www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 13 (కాంప్లిమెంటరీ కాపీ) | మంగళవారం | 16.04.2024

# దండిగ ధాన్యం

వడ్లతో నిండిన జనగామ
వ్యవసాయ మార్కెట్ యార్డు ఏరియల్ వ్యూ





## దళారులను నమ్మి మోసపోవద్దు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. సోమవారం జిల్లాలోని దేవరుప్పల మండలంలో పర్యటించిన ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించారు.

2 లో

## కొలిక్కిరాని ధాన్యం కొనుగోళ్లు

- జనగామ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల ఆందోళన
- సర్ది చెప్పిన మార్కెటింగ్ అధికారులు
- నిలిచిన ధాన్యాన్ని నేడు కొనుగోలు చేస్తామని హామీ




2 లో



## మార్కెట్‌పై విజి‘లెన్స్’

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం క్రయ, విక్రయాలపై రాష్ట్ర ఉన్నతాధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. సోమవారం రాష్ట్ర విజిటెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్టీ ఎం.ప్రభాకర్ స్థానిక మార్కెట్ యార్డును సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మాకాలు, ప్రైవేటు వ్యాపారుల కొనుగోళ్ల నిలిపివేత ఆయన వివరాలు తెలుసుకున్నారు. మద్దతు ధరతో వడ్లను కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మార్కెటింగ్, పౌరసరఫరా అధికారులు నరేంద్ర, రోజారాణి ఆయన వివరించారు.

General News




# కొలిక్కిరాని కొనుగోళ్లు

- జనగామ మార్కెట్‌లో రైతుల ఆందోళన
- సర్ధి చెప్పిన అధికారులు



**జనగాను, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్ ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం ఇంకా కొలిక్కిరాలేదు. దీంతో రైతులు గత ఐదు రోజులుగా ధాన్యం రాశుల వద్ద పడుగాపులు కాస్తూ.. మార్కెట్ ఆందోళనకు దిగారు. సోమవారం కూడా మార్కెట్ లో రైతుల నిర సనలు కొనసాగాయి. మార్కెట్ లో ఇప్పటి వరకు దాదాపు 25 వేల బస్తాల ధాన్యం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే రైతు కోసం ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు వాటిని పక్కాగా అమలు చేస్తున్నారు. తేమ శాతం తక్కువ ఎక్కువ ఉన్నా.. సర్దుకుని వడ్లను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చే స్తున్నా అధికారులు ససేమీర అనడంతో వారు ఆందోళనకు దిగారు. మార్కెట్ కార్యాలయంతో పాటు గేటు మందు ధర్నా నిర్వహించారు. కాగా, విషయం తెలుసుకున్నా ఆర్డీవో కొమురయ్య అక్కడికి చేరుకుని రైతులకు సర్ధి చెప్పే ప్రయత్నం చేశారు. నాలుగు రోజులుగా మార్కెట్ తెచ్చి పెట్టిన వడ్ల ముక్కిపోతున్నాయని రైతులు ఆయన వివరించా రు. అనంతరం మార్కెటింగ్ శాఖ అధికారులు, వ్యాపార సంఘాల ప్రతి నిధులతో చర్చలు నిర్వహించి ఇప్పటి మార్కెట్ నిలిచి ధాన్యాన్ని మద్దతు ధర ప్రమాణాలకు అనుగుణంగా కాకుండా మధ్య మర్గంగా కొనుగోలు చేయాలని ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. తేమ శాతన్ని బట్టి కనిష్టంగా రూ.1650, గరిష్టంగా రూ.2000 ధరతో ధా న్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే వ్యాపారులు నిర్ణయించిన ధరకు కొనుగోళ్లు ఆమోదం కాకుంటే రైతు అనివార్యంగా తెచ్చిన ధాన్యాన్ని శుభ్రపరిచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంఎస్పీ విక్రయించాల్సి ఉంటుంది.









## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** రైతులు ధాన్యం విక్రయాల్లో దళారు లను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. సోమవారం జిల్లాలోని దేవరుప్పల మండలంలో పర్య టించిన ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను అధికారులతో కలిసి సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దేవరుప్పలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగరాజుపల్లిలో ప్రాథమిక సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం తేమశాతాన్ని 17 లోపు ఉన్న నాణ్యమైన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2,203, సాధారణ రకానికి రూ. 2,183గా నిర్ణయించిందని తెలిపారు. తాలు లేని నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని, లేనిపక్షంలో ఆరబె ట్టుకొని 17 శాతం వచ్చిన తర్వాతనే విక్రయించుకొని మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 8919288991కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం అనంతరామ మిల్ ను కలెక్టర్ సందర్శించి వాహనాలను జాప్యం చేయకుండా వేగవంతంగా ధాన్యం దింపుకోవాలని అవసరమైతే హమాలీలను అధికంగా పెట్టుకోవాల న్నారు. సీఎంఆర్ రైస్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వహణ సిబ్బందికి సూచించారు. ఆ తర్వాత సీ తారాంపురంలో యు.పి.ఎస్‌ను సందర్శించి ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. మొగులప్ప, పౌర సరఫరాల అధికారిని రోజారాణి, విద్యాశాఖ అధికారి రాము, పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి చంద్రశేఖర్, మండల అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాల పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి, జాఫర్గఢ్ లోని తిమ్మాపేటలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలంలోని మం గలిబండ తండాలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులకు, నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక వసతులను కల్పించాలని పేర్కొన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.



Local News



# అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్

■ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

**స్టేషన్ ఘనపూర్, మన చౌరాస్తా :** దేశంలో నైనా.. రాష్ట్రంలోనైనా ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ హయాంలోనేనని, అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఆధారాభిమానాలు మరువలేనివని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందువరుసలో నిలపాలానే లక్ష్యంతో ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ నాయకులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే నియోజకవర్గాన్ని కబ్జా రాయుళ్ల చేతిలో పెట్టినట్లేనని తెలిపారు. మీరు మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర గార్ల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో అయిన రాష్ట్రంలో అయిన అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అందుకు కేంద్రంలో నరేంద్ర మోడీని గద్దె దింపి రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్, చిల్పూర్ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 18న స.హ చట్టం అవగాహన సదస్సు



**జనగామ, మన చౌరాస్తా :** సమాచార హక్కు చట్టంపై ఈ నెల 18న జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల విజయ ఫంక్షన్ హాల్‌లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించడం ద్వారానే అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. పారదర్శక పాలన జవాబుదారీ తనం ఆర్టీఐ చట్టంతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించి వేయాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, చీఫ్ రిటైర్డ్ ఇంజనీర్ ఎం.ఏ.కరీం, హైకోర్టు అడ్వకేట్, ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షుడు ఎం.ఎ ముజీబ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహనరావు, సీనియర్ అడ్వకేట్ సాదిక్ అలి, అనిల్ కుమార్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు మొహమ్మద్ గౌస్, పోతుగంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు, మొహమ్మద్ బాబు, కుదుదుల యాదగిరి తదితరులు హాజరు కానున్నారు.



## నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో బతుకమ్మ కుంట ఏరియా నందు సర్వే నెంబర్ 86లో గల 20వ ప్లాటు (216 గజాలు) రుద్రాంగి శ్రీశైలం పేరిట ఉండగా మున్సిపల్ అధికారులు వేరే వారిపై అనుమతులు ఇవ్వడం జరిగిందని దీనిపై సదరు ప్లాట్ యజమాని రుద్రాంగి శ్రీశైలం సోమవారం జనగామ ఆర్డీవో కార్యాలయంలో అక్రమంగా అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకొని ఆ అనుమతి రద్దు చేయాలని, లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరంతరం నిరాహార దీక్ష చేయుట కొరకు అనుమతి ఇవ్వాలని ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఈ ప్లాటుకు సంబంధించినది కోర్టులో కేసు నడుస్తున్న విషయం తెలిసి కూడా కబ్జా చేయుటకు చూస్తున్నా వారికి మున్సిపల్ అధికారులు ఏ విధంగా ఇల్లు కట్టుకొనుటకు పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. అదేవిధంగా ఇట్టి అక్రమాలపై జనగామ ఆదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, జనగామ ఆర్డీవో లకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై తక్షణమే అధికారులు న్యాయ అన్యాయలు తెలుసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

## మే 3 నుంచి పోస్టల్ బ్యాలెట్

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎలక్షన్ కమిషన్ అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మే 3 నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని యోచిస్తున్నారు. సాధారణ పోలింగ్‌కు నాలుగు రోజుల ముందుగానే ఈ పక్రియను పూర్తి చేయాల్సి ఉండడంతో 8వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను నెల 30న మొదలు పెట్టి రెండో తేదీలోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎన్నికల సంఘం నిర్ణయించినట్టుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఆయా జిల్లాల్లోనే ముద్రిం చనున్నాయి. కాగా ఈవీఎం యంత్రాలపై ఉంచే బ్యాలెట్ పత్రాలను హైదరాబాద్‌లోనే ముద్రించాలని అధికారులు నిర్ణయించారు. 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. వృద్ధులతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు, దివ్యాంగులు కూడా పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ అవకాశం ఎంచుకున్న దివ్యాంగులు, వయోవృ ద్ధులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు రెండో దఫా శిక్షణ సందర్భంగా ఏర్పాటు చేసే ఫెసిలిటీ కేంద్రంలో ఓటు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేయను న్నారు.




## విద్యుత్ ప్రమాదాలపై అవగాహన ఉండాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ డివిజన్ విద్యుత్ ఉద్యోగులు, కార్మికులతో విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం పాటించాల్సిన నియమాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విద్యుత్ కార్మికులు సీనియర్ ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకొని విద్యుత్ ప్రమాదాలను అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అనంతరం విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ టీ.వేణుమాధవ్, డివిజనల్ ఇంజనీర్లు లక్ష్మీనారాయణ రెడ్డి, విజయకుమార్, మర్రెడ్డి, ఇన్‌చార్జి డీఈటీ ప్రభావతి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జయరాజు, ఏడీలు, ఏఈలు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రమాదాల నివారణపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అందరి ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేపించారు.

## పేదల పక్షపాతి జహంగీర్

■ జనగామ పట్టణంలో సీపీఎం ఇంటింటి ప్రచారం

**జనగామ, మన చౌరాస్తా :** నిరంతరం పేదల పక్షాన ఉంటూ పోరాటాలు చేసే సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎం.డి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య కోరారు. జనగామ పట్టణంలో గిర్నిగడ్డ ఏరియాలో సోమవారం సీపీఎం అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అహల్య మాట్లాడుతూ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే జహంగీర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు ఎండి గౌసియా, నాజియా, భాగ్య లక్ష్మి నరసయ్య, యాదమ్మ, రజిత, మల్లమ్మ, దేవేంద్ర పాల్గొన్నారు.

# WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way




**'మన చౌరాస్తా'** తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

## సెల్ : 9676400812



## పేదలకు నిత్యవసర సరుకుల వితరణ

**జనగామ, మన చౌరాస్తా :** గణేష్‌వాడలో సుభాష్ రోడ్ దగ్గరలో గల ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో సోమవారం ఎస్వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలకి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు జీవిలకపల్లి కార్తీక్ కుమార్, శంకర్, కనకయ్య, రవి, స్వామి, నరేష్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సాయం చేసేందుకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని, ఎవరికైనా అవసరమని తెలవగానే వారికి తోచిన సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీ ఫౌండేషన్ ప్రతిధులకు నిరుపేద కుటుంబాలు ధన్యవాదాలు తెలిపాయి.

